# హజ్ గైడు – 1. హజ్

﴿ دليل الحاج 1- : حول الحج ﴾

[ తెలుగు – Telugu – تلغو ]

dalil-alhaj.com

**అనువాదం :** ముహమ్మద్ కరీముల్లాహ్

**పునర్విమర్శ :** షేఖ్ నజీర్ అహ్మద్

islamhouse.com

2009 - 1430

# ﴿ دليل الحاج -1 : حول الحج ﴾

« باللغة التلغو »

dalil-alhaj.com

ترجمة: محمد كريم الله

مراجعة: شيخ نزير أحمد

islamhouse.com

2009 - 1430

# హజ్ గైడు – 1. హజ్

## అల్లాహ్ యొక్క పవిత్ర కాబాగృహం వైపు దారిచూపే హజ్ యాత్రికుని మార్గదర్శకత్వపు గైడు

### హజ్ యాత్ర :



ఇస్లాం యొక్క ప్రధాన మూలస్థంభాలలోని ఐదవ మూలస్థంభమే హజ్ యాత్ర. మిగిలిన నాలుగు మూలస్థంభాల బోధనలనూ తనలో కలిగి ఉండటమే దీని ప్రత్యేకత అనేది ఒక వాస్తవ విషయం.

**భాషాపరంగా 'హజ్' నిర్వచనం:**
ఒక 'పవిత్ర స్థలాన్ని' దర్శించే సంకల్పం.

**ధర్మశాస్త్రపరంగా 'హజ్' నిర్వచనం:**
'నిర్దిష్టమైన స్థలాలను నిర్ణీత సమయాలలో నిర్ణీతమైన పద్ధతిలో దర్శించటం'.

### హజ్ యొక్క ప్రత్యేకత :

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన హదీథును అబు హురైరహ్ రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: "అశ్లీలపు చేష్టలు మరియు పాపపు పనులు చేయకుండా ఉండి, కేవలం అల్లాహ్ కోసం మాత్రమే హజ్ చేసిన వ్యక్తి, అతని తల్లి అతనిని కనిన రోజు ఉన్నంతటి పవిత్ర స్థితిలో తిరిగి వస్తాడు." సహీహ్ బుఖారీ హదీథు గ్రంథం.

## ‘హజ్’ తప్పని సరి చేసే షరతులు:

- ముస్లిం అయివుండటం.
- మతిస్థిమితం గలవాడై ఉండటం.
- హజ్ చేయగలిగే తగిన స్థితిలో ఉండటం.
- బందీ, ఖైదీ కాకుండా స్వతంత్రుడిగా ఉండటం.
- యుక్తవయస్కుడై ఉండటం.

## హజ్ చేయగలిగే తగిన స్థితి :

- శారీరక ఆరోగ్యం
- ప్రయాణ మార్గపు భద్రత
- ఖైదీ కాకుండా ఉండటం
- స్త్రీలతో పాటు తప్పని సరిగా ఆవిడ భర్త లేక మహ్రమ్ (తను వివాహమాడటం నిషిద్ధమైన) పురుషుడు తోడు ఉండవలెను.
- భర్త కోల్పోయిన వితంతువు తన నిరీక్షణ ‘ఇద్దా’ కాలాన్ని పూర్తి చేసి ఉండవలెను.

## సరైన పద్ధతిలో హజ్ పూర్తి చేయటానికి పాటించవలసిన నియమాలు :

- ముస్లిం అయిఉండటం.
- ఇహ్రాం ధరించటం.
- సమయపాలన (ఇహ్రాంధరించటంలో)
- సరైన స్థానంలో ఇహ్రాం స్థితిలో ప్రవేశించటం.
- కామన్ సెన్సు కలిగి ఉండటం.
- మతిస్థిమితం కలిగి ఉండటం
- ఆచరణలు స్వయంగా చేయగలగటం, అనివార్య పరిస్థితిలో తప్ప.
- హజ్ లో రతిక్రీడలు జరపకుండా ఉండటం.

## హజ్ విధానములు : మూడు విధాలుగా హజ్ చేయవచ్చును.

**1- ఇఫ్రాద్:** కేవలం హజ్ కొరకు మాత్రమే చేసే సంకల్పం.

**2- తమత్తు:** ఈ హజ్ పద్ధతిలో, హజ్ చేసే వ్యక్తి మొదట ఉమ్రా చేయటంతో ప్రారంభించి (ఉమ్రా యొక్క ఇహ్రాం అతని దేశం నుండి లేదా అతని దారిలోని మీఖాత్ నుండి ప్రారంభ మవుతుంది), ఉమ్రా పూర్తయిన తరువాత, ఇహ్రాం నుండి బయట పడతాడు, తరువాత మక్కా నుండి ఇహ్రాం ధరించి హజ్ చేస్తాడు).

తమత్తు విధానానికి ఆ పేరు ఎలా వచ్చిందంటే, ఉమ్రా మరియు హజ్ ల మధ్య కాలంలో ఈ పద్ధతిలో హజ్ చేసే వ్యక్తిపై ఇహ్రాం నిబంధనలు సడలిపోవటం వలన, అతను ఇహ్రాం నిబంధనల నుండి స్వేచ్ఛను అనుభవిస్తాడు.

**3- ఖిరాన్ :** హజ్ మరియు ఉమ్రా రెండింటినీ కలిపి చేసే ఒకే సంకల్పం. (i.e. హజ్ చేసే వ్యక్తి హజ్ మరియు ఉమ్రా చేసేందుకు ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశిస్తాడు.)

ఖుర్ఆన్ లో అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు(ఖుర్ఆన్ వచనపు భావానికి అనువాదం): ".....ఎవరైనా ఉమ్రా నుండి హజ్జ్ వరకు ఉన్న సౌలభ్యాన్ని వినియోగించుకున్నట్లయితే, వారు ఖుర్బానీ జంతువులలో నుండి సులభంగా సమకూర్చుకోగలిగే దానిని అర్పించాలి. కానీ, అలా చేయలేక పోయినవారు, మూడు రోజులు హజ్జ్ దినములలో మరియు ఏడు రోజులు వాపసు వెళ్ళిన తరువాత ఉపవాసం పాటించాలి. ఈ ఉపవాసం మొత్తం పది దినములు - ఇది ఎవరి గృహస్థులు (నివాసం) మస్జిదె హరామ్ దగ్గర లేరో వారికి మాత్రమే వర్తిస్తుంది....." 2:196

ఖిరాన్ లేదా తమత్తు పద్ధతిలో హజ్ చేసే వారు - పవిత్ర ప్రాంతాలలో, హజ్ సమయంలో, ఒకే ప్రయాణంలో, ఉమ్రా మరియు హజ్ చేసే సౌలభ్యాన్ని తమకు ప్రసాదించినందుకు గాను అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, తప్పనిసరిగా బలిపశువును ఖుర్బానీ చేయవలసి ఉన్నది. కానీ ఒకవేళ అక్కడ ఖుర్బానీ చేయలేకపోతే, అతను హజ్ లో మూడు రోజులు ఉపవాసములు ఉండవలెను మరియు ఇంటికి మరలి వచ్చిన తరువాత ఏడు రోజులు ఉపవాసాలు ఉండవలెను.